ప్రజాశక్తి
బుధవారం 8 జనవరి 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

లంచం డిమాండ్ చేసిన

కనిగిరి తహశీల్దార్ సస్పెన్షన్

- ఆర్ఐ, విఆర్ఒ కూడా..
- కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు

ప్రజాశక్తి-కనిగిరి

భూమి మ్యుటేషన్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన కనిగిరి తహశీల్దార్ సిహెచ్. అశోక్‌కుమార్‌రెడ్డి, విఆర్ఓ రాధనును సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యుటేషన్ అర్జీదారుని పట్ల దురుసుగా ప్రవర్తించిన ఆర్.ఐ. పురుషోత్తమరెడ్డిని కూడా సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీన కనిగిరి మండలంలోని పునుగోడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. మ్యుటేషన్ చేయడానికి తహశీల్దార్ లంచం డిమాండ్ చేస్తున్నారంటూ దానికి సంబంధించిన ఫోన్‌కాల్ రికార్డింగ్ సంభాషణను సదరు అర్జీదారు కలెక్టర్ వినిపించారు. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణలో అర్జీదారుని నుంచి లంచం డిమాండ్ చేయడం, దురుసుగా ప్రవర్తించడం నిజమేనని ఉన్నతాధికారులు సమర్పించిన ప్రాథమిక నివేదిక ఆధారంగా తహశీల్దార్, ఆర్.ఐ, వి.ఆర్.ఓ.ను సస్పెండ్ చేశారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

విద్యుత్ భారాలను రద్దు చేయాలి

▲ 8లో

గృహ వినియోగదారులపై

రూ.78 కోట్ల సర్‌ఛార్జి

- అదనపు భారాలతో విద్యుత్ బిల్లులు..
- బెంబేలెత్తుతున్న గృహ వినియోగదారులు...
- అభిప్రాయ సేకరణ పేరున మభ్యపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం



ప్రజాశక్తి-ఒంగోలు సిటీ


జిల్లాలో గృహ వినియోగదారులపై ఏటా రూ.78 కోట్ల విద్యుత్ సర్‌ఛార్జీల భారం పడుతోంది. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గతం కంటే అదనపు విద్యుత్ ఛార్జీలు మోపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నెలలో సర్‌ఛార్జీల బాదుడుతో బిల్లులను వినియోగదారులకు ఇస్తోంది. అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు ప్రజాప్రాయ సేకరణ పేరుతో వినియోగదారులను మభ్యపెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

ఈ నెల పంపిణీ చేసిన విద్యుత్ బిల్లులో 50 శాతం పెరిగిన విద్యుత్ ఛార్జీలను గుర్తించిన వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. గత పదేళ్లుగా విద్యుత్ ఉత్పత్తి మరియు సరఫరాలో వ్యత్యాసం పేరున ట్రూఅప్ చార్జీల పేరున వసూలు చేస్తున్న అంశం తెలిసిందే. కాగా ఇంధనం మరియు విద్యుత్తు కొనుగోలు ధరల సర్దుబాటు పేరున ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ చార్జీల(ఎఫ్ పిపిసిఏ) పేరున 2014-2019, 2022-2023, 2023-2024, 2024-2025 ఆర్థిక సంవత్సరాల సంబంధించి సుమారు 50 శాతం బిల్లులు పెంచుతూ ప్రభుత్వం విద్యుత్ టారిఫ్‌ను సిద్ధం చేసింది. పెంచిన ఛార్జీలకనుగుణంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్తు టారిఫ్ నిర్ణయించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ పేరున మొక్కుబడి కార్యక్రమానికి ప్రభుత్వం తెరలేపింది. వ్యక్తులవారీగా కమిషన్ ముందు హాజరై టారిఫ్ గురించి అభిప్రాయం చెప్పుకొనేందుకు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని షరతు విధించడం వెనుక మతలబు దాగి ఉన్నట్లు తెలుస్తోంది. వివిధ కేటగిరీల వినియోగదారులకు సంబంధించి టారిఫ్‌ను నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఎపిఇఆర్సి) రెండు మూడు నెలల క్రితమే పత్రికా ప్రకటన విడుదల చేసింది. విస్తృత అభిప్రాయ సేకరణ బదులుగా రెండు, మూడు రోజుల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కమిటీలలో పాల్గొనాలని విధివిధానాలతో కూడిన షరతులు పెట్టింది.

ప్రజాభిప్రాయానికి పరిమితం చేసేందుకే...

ప్రజాభిప్రాయం సేకరించడానికి ప్రతి విద్యుత్ వినియోగదారుని నుంచి విద్యుత్ శాఖ అభిప్రాయం సేకరించే వీలుంది. ప్రతి నెలా విద్యుత్ బిల్లులు సిబ్బంది ద్వారా పంపిణీ ప్రక్రియ జరుగుతుంది. ప్రభుత్వం దీనికి సంబంధించిన అభిప్రాయ సేకరణ పత్రాన్ని ముద్రించి, బిల్లులు పంపిణీ చేసే సిబ్బంది ద్వారా వినియోగదారుని నిర్దిష్టమైన అభిప్రాయం రికార్డు చేయొచ్చు. లేదా ▶ 3లో

భయపడొద్దు..!



- హెచ్‌ఎంపివి పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం
- వైరస్ ప్రమాదకరం కాదంటున్న వైద్యనిపుణులు
- కోవిడ్ ప్రోటోకాల్ పాటిస్తేనే మంచిదని సూచన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రెండేళ్ల క్రితం కోవిడ్-19 సృష్టించిన బీభత్సం నుంచి ప్రజలు కోలుకుంటున్న సమయంలో ప్రస్తుతం హెచ్‌ఎంపివి(హ్యూమన్ మెటానిమోనియో వైరస్) కలవరం పుట్టిస్తోంది. ప్రపంచ దేశాలన్నీ ఈ వైరస్ పట్ల అప్రమత్తమయ్యాయి. రాష్ట్రాలు కూడా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. వైరస్ ప్రమాదకరం కాకపోయినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కోవిడ్-19 ప్రోటోకాల్ పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు దీంతో ప్రకాశం జిల్లాలో సైతం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

హెచ్‌ఎంపివి వైరస్ కొత్తదేమీ కాదు. 2001లో వైరస్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది కోవిడ్ 19, ఫ్లూ, ఇతర శ్వాసకోశ రుగ్మతలను పోలి ఉంటుంది. జ్వరం, దగ్గు, ముక్కు కారడం, గొంతు నొప్పి వంటివి లక్షణాలు కలిగి ఉంది. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీసే అవకాశాలు ఉన్నాయి. ఇన్‌ఫెక్షన్ సోకిన 3-6 రోజుల లోగా లక్షణాలు బయట పడతాయి. చిన్నారులు, వద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగించే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు.

వైరస్ వ్యాప్తి ఇలా..

- తుమ్ములు, దగ్గుతో వెలువడే ▶ 3లో

భయాందోళన వద్దు..

డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఒ



హెచ్‌ఎంపివిపై జిల్లా ప్రజలు ఎవరూ భయపడొద్దు. హ్యూమన్ మెటానిమోనియో వైరస్ అంత ప్రమాదకరం కాదు. వైరస్ వ్యాప్తి చెందకుండా అందరూ జాగ్రత్తలు పాటించాలి. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉంచాం. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే మందులు వేసుకుంటే తగ్గిపోతుంది. వైర స్ లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉంటే సమీపంలో వైద్యుని సంప్రదించాలి.

అవసరమైతే ప్రత్యేక వార్డు ఏర్పాటు

డాక్టర్ జమున, జిజిహెచ్ సూపరింటెండెంట్, ఒంగోలు



హెచ్‌ఎంపివిపై అప్రమత్తంగా ఉన్నాం. సంబంధిత వైద్యాధికారులతో సమావేశం ఏర్పాటుచేశాం. అవసరమైతే ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేస్తాం.. నోడల్ ఆఫీసర్‌ను కూడా నియమించే ఆలోచనలో ఉన్నాం. వైరస్ లక్షణాలతో బాధపడే వారు జిజిహెచ్‌కు వచ్చి.. మెరుగైన వైద్యం పొందాలి.

ఒఎంసి అధికారులు

మాట తప్పారు.!

- వారం రోజుల్లో మేస్త్రీలను విధుల్లోకి తీసుకుంటామని హామీ
- 20 రోజులైనా పట్టించుకోని వైనం
- కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న కార్మికుల కుటుంబాలు
- మేస్త్రీల స్థానంలో కొత్తగా కార్మికులను నియమించేందుకు ఏర్పాట్లు.!



మేస్త్రీలతో దీక్ష విరమింపజేస్తున్న అధికారులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ అధికారులు మాట తప్పారు. పారిశుధ్య విభాగంలో పనిచేసే మేస్త్రీలను వారం రోజుల్లో పనిలోకి తీసుకుంటామని ఇచ్చిన హామీని విస్మరించారు. అధికారులు ఇచ్చిన మాట తప్పడంతో దాదాపు 100కు పైగా కార్మికుల కుటుంబాలు కష్టాల్లోకి నెట్టబడ్డాయి. మేస్త్రీలను శాశ్వతంగా పక్కన పెట్టి వారి స్థానంలో కొత్తగా పారిశుధ్య కార్మికులను పనిలోకి తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

కార్మికుల ఆందోళన బాట..

నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో దాదాపు 106 మంది కార్మికులు గత 15 సంవత్సరాలుగా మేస్త్రీలుగా పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం ఉన్న కమిషనర్ కార్పొరేషన్‌లో మేస్త్రీల వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మేస్త్రీలు కూడా పారిశుధ్య పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి మేస్త్రీలు అంగీకరించలేదు. తమను మేస్త్రీలుగానే కొనసాగించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన బాట పట్టారు. గత నెలలో దాదాపు 20 రోజుల పాటు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. వివిధ రూపాల్లో ఆందోళనలు చేశారు. తమను మేస్త్రీలుగా విధుల్లోకి తీసుకోవాలని అధికార పార్టీ నాయకులకు, కార్పొరేషన్ పాలకవర్గానికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు.

వారం రోజుల్లో తీసుకుంటామని చెప్పి..

కార్మికుల ఆందోళన నేపథ్యంలో కార్పొరేషన్ పారిశుధ్య విభాగం అధికారులు స్పందించారు. వారం రోజుల్లో విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. మేస్త్రీల ▶ 3లో



నాగార్జునను సత్కరిస్తున్న వైసిపి బిసి సెల్ నాయకులు సుబ్బారావు

మాజీ మంత్రి నాగార్జునకు సన్మానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

వైసిపి బిసి సెల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొట్ల సుబ్బారావు మంగళవారం ఒంగోలులోని వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి, పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ మేరుగ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాల వైసిపి అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, పి శివన్నారాయణ, వైసిపి నాయకులు వి కోటిరెడ్డి, పి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం బస్సుపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి పొలంలో నిద్రిస్తున్న వెంకట రామిరెడ్డి అనే వ్యక్తిపై వెంకట కుమార్‌రెడ్డి అనే వ్యక్తి కొడవలి లాంటి పరికరంతో దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడిన వెంకటరామిరెడ్డిని 108 అంబులెన్స్‌లో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పంట పొలాల మధ్య ఉన్న గట్టు వివాదం నేపథ్యంలో కొద్ది రోజులుగా గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డికి అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి వెంకట కుమార్ రెడ్డికి వివాదం నడుస్తోంది. ఆ గట్టుకు సంబంధించిన వ్యవహారమే ఈ తగాదాకు కారణంగా క్షతగాత్రుడు, గ్రామస్తులు తెలిపారు.



చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

తాళ్లూరి గురవయ్య తండ్రి వెంకట సుబ్బారావు, వయస్సు 65 సం.లు, గంటపాలెం, పార్వతమ్మ గుడి దగ్గర, వడ్డెపాలెం, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా అను నేను తెలియజేయునది ఏమనగా నా తాలూకు ఒంగోలు స.రి. వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంటు నెం.3306/1993రు గల ఒరిజినల్ దస్తావేజును మేము గంటా పాలెం లో మా నుండి వేరే ఇంటికి మారే క్రమంలో ఎక్కడో పడిపోయినది. మా డాక్యుమెంటు పోయిన విషయం గమనించి వెతికాము, చుట్టు ప్రక్కల కూడా అంతా వెతికి, అందరిని విచారించాము, కాని దొరకలేదు, దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని లేక ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరు చున్నాము.

ఇట్లు
తాళ్లూరు గురవయ్య
తండ్రి వెంకట సుబ్బారావు
గంటాపాలెం పార్వతమ్మ గుడి దగ్గర,
వడ్డె పాలెం, ఒంగోలు టౌన్
సెల్ : 8885225126

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IP.No. 6/2021

బిట్వీన్:-
ముండ్లమూరి చిరంజీవి ...... పిటిషనర్
Vs
1.పోతినేని అనిత మరియు వగైరాలు .... రెస్పాండెంట్స్

To
R2): జాగర్లమూడి శ్రీనివాసరావు తండ్రి అంజయ్య ,11-2A, నర్రవారిపాలెం, అద్దంకి టౌన్ మరియు మండలం, బాపట్ల జిల్లా.
R4): కడియాల బాలు తండ్రి కాంతారావు 35 సం, నివాసం D.No.12-17/2 భారత్ పెట్రోల్ పంప్ ప్రక్కన, NTR నగర్ అద్దంకి టౌన్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు పిటిషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికిని మీరు వాటిని తీసుకొనక ఉద్దేశ్య పూర్వకముగా త్రిప్పి పంపుచున్నందువలన కోర్టువారు మీ హాజరు నిమిత్తము పై దావా ను తేది 09-01-2025 కు వాయిదా ఈప్రకటన ద్వారా వేశారు. కావున మీరు పైతేదిన పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10-30 ని.లకు స్వయంగానైనా వకీలు ద్వారానైనా హాజరయి పై దావాలో మీ అక్షేపణలు తెలుపుకోనేది. లేని ఎడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

// శ్రీయుత కోర్టువారి ఉత్తర్వులతో //
M.ప్రకాష్, B.A., B.Ed., LL.B,
పిటిషనర్ తరుపున న్యాయవాది.
అద్దంకి

ప్రకటన

ప్రకాశం జిల్లా. ఒంగోలు మండలం, త్రోవగుంట నివాసి ఉప్పుటూరి వెంకటరావు గారి భార్య ఉప్పుటూరి శ్రీదేవి అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్ మందికి తెలియ జేయునది ఏమనగా

నా క్లయింట్ మరియు మెసర్స్ శ్రీచక్ర డెవలపర్స్ అండ్ బిల్డర్స్, ఒంగోలు వారి తరుపున మేనేజింగ్ పార్టనర్ అయిన పల్లప్రోలు సుధాకర్ రెడ్డి, తండ్రి పల్లప్రోలు సీతారామిరెడ్డి అనువారలు 10-6-2019న ఒంగోలు సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యల యములో డెవలప్ మెంట్ అగ్రిమెంట్ మరియు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును 4886/2019 గా రిజిస్టర్ అయివున్నది. సదరు దస్తావేజు ప్రకారం నాక్లయింట్ మరియు మెసర్స్ శ్రీచక్ర డెవలపర్స్ అండ్ బిల్డర్స్ ఒంగోలు-అనువారు దిగువ షెడ్యూలు దాఖలా నాక్లయింట్‌కు గల ఖాళీ స్థలము నందు యస్.యస్ ఎన్‌క్లేవ్ అను పేరున అపార్టు మెంటు నిర్మించి. విక్రయించు కొనులాగున ఒప్పందం చేసుకుని ఉన్నారు. మెసెర్స్ శ్రీచక్ర డెవలపర్స్ అండ్ బిల్డర్స్ అనువారు అగ్రిమెంటును పొందిన తేదీ నుండి ఈరోజు వరకు సదరు షెడ్యూల్ భూమి నందు ఎలాంటి నిర్మాణములు చేపట్టి ఉండలేదు నాక్లయింట్ అనేక పర్యాయములు శ్రీ చక్ర డెవలపర్స్ అండ్ బిల్డర్స్ వారిని నిర్మాణము చేయమని కోరినను ఎలాంటి సమాధానము చెప్పక కాలయాపన చేయుచున్నారు. నాక్లయింట్ సదరు మెసర్స్ శ్రీ చక్ర డెవలపర్స్ అండ్ బిల్డర్స్ వారికి అనేక పర్యాయములు లాయర్ నోటీసు పంపినను వారి నుండి ఎలాంటి స్పందన లేదు. సదరు డెవలపర్స్‌కి తెలియజేయునది ఏమనగా సదరు డెవలప్ మెంట్ వారు నాక్లయింట్ తో చేసుకున్న అగ్రిమెంటును మరియు అందులోని నిబంధనలను ఉల్లంఘించి ఉన్నందున సదరు అగ్రిమెంటు చెల్లనేరదు అనియు మరియు సదరు శ్రీచక్ర డెవలపర్స్ అనువారు పబ్లిక్ నుంచి అపార్ట్ మెంట్ నిర్మాణం చేస్తామని డబ్బులు తీసుకొనుటకు ప్రయత్నించుచూ ఉన్నట్లుగా నాక్లయింట్‌కి తెలియ వచ్చింది. సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎవరు ఎలాంటి లావాదేవీలు జరిపిన యెడల అట్టివి చెల్లనేరవు మరియు నా క్లైయింట్ కు గల హక్కులను బద్ధపరచజాలవు. మెసర్స్ శ్రీ చక్ర డెవలపర్స్ అను మీరు ఈ ప్రకటన వెలువడిన ఒక వారం రోజులలోగా నాక్లయింట్‌ను సంప్రదించి సదరు రిజిస్టర్ దస్తావేజును రద్దు చేయుటకు సహకరించ వలెయును. లేనియెడల అందుకు భిన్నంగా వ్యవ హరించిన యెడల మా క్లయింట్ పై తెలిపిన దస్తావేజును రద్దు పరచుకొనుటకు తగిన చర్యలు తీసుకొనగలదని, అందుకు కాగల ఖర్చులను శ్రీ చక్ర డెవలపర్స్ భరించవలసి యున్నదని ఇందుమూల ముగా తెలియజేయడమైనది

షెడ్యూలు

ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం త్రోవగుంట గ్రామం సర్వేనెంబర్ 331/1లో 85 గదుల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు.
తూర్పు :దేవా బత్తిన రామారావు,
దక్షిణం: 30 వెడల్పు రోడ్డు,
పడమర: షేక్ మీరా సాహెబ్,
ఉత్తరం: పోరంబోకు స్థలం
ఒంగోలు
తేది : 07.01.2025

ఇట్లు
ఉడుత రవికుమార్
న్యాయవాది
24 న్యాయవాది సదన్
ఒంగోలు.
సెల్ : 9440236046

బహిరంగ ప్రకటన

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌను, మంగమూరు రోడ్డు నందు నివసించుచున్న బైసాని సూర్యప్రకాశరావు, తండ్రి వెంకట కృష్ణారావు అనువార్లు నాకు ఇచ్చిన సూచన మేరకు యావన్మందికి తెలియచేయుచున్నది ఏమనగా. లోగా నా క్లయింటు తేది.11-02-1986 సం.న ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, తిమ్మసముద్రం కాపురస్థుడు, తేళ్ళ నారాయ్య గారి కుమారుడు తేళ్ళ నాగేశ్వరరావు మరియు ఉమారెడ్డి రాములు గారి కుమారుడు ఉమారెడ్డి మోహనరావు నుండి విక్రయ దస్తావేజు పొంది, చీరాల సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం.261/ 1986 సం.లో రిజిష్టరు అయినది. ఆస్తిని నా క్లయింటు సంపూర్ణ హక్కులను అనుభవించు చున్నాడు. తేది. 02-01-2025న రాత్రి 8.00 గం.ల సమయములో నా క్లయింటు డాక్యుమెంట్ నెం.261/ 1986 ఒరిజినల్ కాపీ ఉప్పుగుండూరు గ్రామములో జిరాక్స్ నిమిత్తము, జిరాక్స్ తీసుకున్న తరువాత ఒరిజినల్ డాక్యుమెంట్ మరిచిపోవడం జరిగినది. పైన తెలిపిన దస్తావేజు ద్వారా ఎవరైనా లావాదేవీలు జరిపిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొన బడును. ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియ జేయునది డాక్యుమెంట్ నెం. 261/1986 ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఆ దస్తావేజులు మా యొక్క ఆఫీసుకు చేర్చగలరు.

ఇట్లు
విస్సా మస్తాన్ రావు
అడ్వకేట్ ,
జిల్లా కోర్టు ఎదురు గోల్డెన్ టవర్స్
ఒంగోలు
సెల్ : 9491315932

వేలం ప్రకటన
మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No:1/2019
O.S.No:80/2018.

కసిరెడ్డి వెంకట రెడ్డి ... D.Hr/ వాది
వర్సెస్
కాకర్ల వెంకట నారాయణ ... J.Dr / ప్రతివాది

పైనెంబర్ E.P. లోని J.Dr నుండి రావలసిన డిక్రీ బాకీని రాబట్టుకోను నిమిత్తం, E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ది.24-01-2025 వ తేదీన ఉదయం 10:30 ని.ల నుండి సాయంత్రం 5 గంటలలోగా బహిరంగ వేలం వేయుదురు వేలం నందు పాల్గొనదలచినవారు పైన తెలిపిన తేదీన పై కోర్టు నందు హాజరయు, షరతులకు లోబడి వేలంలో పాల్గొన్న వచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

Prakasam Revenue District - Markapur Registration District - Podili Sub-Registration District- Mallavaram Panchayat- Mallavaram Village -RCC Building H.No.2-37 with in the following boundaries:-
East : Road & Yogaiah Swamy Temple
South : Road
West : House of Kakarla Ramaiah
North : Vacant site of Kakarla Venkata Seshaiah
D.H.R Value of Rs.1,50,000/-
వేలం తేది : **21-01-2024**
ఫర్‌ధర్ హియరింగ్: **10-02-2025.**

ఇట్లు.
వరికూటి నాగరాజు, B.Com., B.L.,
D.Hr/వాది తరుపున అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 89855 63337,
9440140498.

మహారాజశ్రీ గౌరవ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఒంగోలు వారి కోర్టులో
OS No : 186/2019

గుత్తికొండ వెంకటేశ్వర రెడ్డి ...వాది
మరియు
కిలారి సుశీల మరియు ఇద్దరు .... ప్రతివాదులు

To
D2)కిలారి సునీల్ S/o లేటు వెంకయ్య, వయస్సు 27 సంవత్సరాలు, హిందూ,
D3) కిలారి ప్రసన్న D/o లేటు వెంకయ్య, వయసు 25 సంవత్సరాలు హిందూ,
పై ఇద్దరి నివాసం డోర్ నెంబర్ 4-39, కొణిజేడు గ్రామం,టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా.

పై దావా నందు 2వ మరియు 3వ ప్రతివాదులు ఇంకనూ సమన్లు అందుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఇస్తున్న పత్రికాముఖ ప్రకటన. కాన తేది 20.01.2025 న వాయిదా వేసియున్న పై దావా నందు ఉదయం 10.30 నిమిషాలకు మీరు గానీ మీ అడ్వకేట్ ద్వారా గాని గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలియజేసుకోనగలరు, అట్లుకాని పక్షంలో మీ పరోక్షంలో పై దావా విచారణ చేపట్టబడునని పత్రిక ముఖంగా తెలియజేస్తున్న బహిరంగ ప్రకటన.

ఇట్లు
కుర్రి బ్రహ్మారెడ్డి
అడ్వకేట్, ఒంగోలు

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP No: 24/2024

బిట్వీన్
1.స్వయంపు రమాదేవి
2.స్వయంపు హరికృష్ణ ....పిటిషనర్స్
మరియు
Nil ...... రెస్పాండెంట్స్

పై నెంబర్ GWOPలో మైనర్ పిల్లలు అయిన స్వయంపు కౌషిక్ చౌదరి మరియు స్వయంపు ఇషాన్ చౌదరి లకు స్వయంపు రమాదేవి నాయనమ్మ మరియు స్వయంపు హరికృష్ణ తండ్రి అయి వున్నారు. అయితే ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్, కొండేపి మండలం,కొండేపి పంచాయతీ, కొండేపి గడియారం వారి కండ్రిక గ్రామ సర్వే నెం. 97/2E లోగల విస్తీర్ణం య.0.47 సెంట్లు లేదా 0.190 హెక్టార్ల భూమిని పైన ఉదహరించిన మైనర్ వార్డ్స్ కు వారి తండ్రి అయిన స్వయంపు హరికృష్ణ రెండవ పిటిషనర్ రిజిస్టర్డ్ సెటిల్ మెంట్ దస్తావేజు నెం.2288/ 2022 ద్వారా తేది: 24-06-2022న చెందచేసి ఉన్నాడు. అయితే ఈ GWOP : 24/2024లో పైన ఉదహరించిన పిటిషనర్స్ సదరు మైనర్ పిల్లలకు గార్డియన్స్ గా వుంటూ మరియు ఈక్రింది షెడ్యూలు ఆస్తిని సదరు మైనర్ పిల్లల యొక్క విద్యా అభ్యున్నతికి మరియు సదరు పిల్లల యొక్క ఇతర అవసరములకు అమ్మటానికి కోర్టువారి అనుమతి కోరుతూ పై నెంబర్ GWOP: 24/2024 కేసును దాఖలు చేసినారు. కావున అట్టి అనుమతి పై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల తేది : 23-01-25 న ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో వారు స్వయముగా గాని లేదా వారి ఏజెంట్ గారి ద్వారా గాని లేదా వారి లాయర్ గారి ద్వార గాని హాజరై పైన తెలిపిన కోర్టు నందు అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో కేసును తీర్మానించ బడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ – సింగ రాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ – కొండేపి మండలం – కొండేపి పంచాయతీ కొండేపి గడియారం వారి కండ్రిక గ్రామ సర్వే నెం. 97/2E లోగల విస్తీర్ణం య.0.47 సెంట్లు లేదా 0.190 హెక్టార్ల భూమికి
హద్దులు :
తూర్పు : గుది అనురాధ గారి భూమి
దక్షిణం : చిట్టెం రెడ్డి పుల్లమ్మ, అశోక్, ప్రతాప్ రెడ్డి వగైరాల భూమి. **పడమర :** డొంక.
ఉత్తరం : కశిరెడ్డి విజయ శేఖర రెడ్డి గారి భూమి.
పై తెలిపిన హద్దుల్లో విస్తీర్ణం య.0.47 సెంట్లు లేదా 0.190 హెక్టార్ల భూమి.

ఇట్లు
పెండ్యాల శివహరి
అడ్వకేట్, ఒంగోలు
Ph No: 9849862259

CHANGE OF NAME

I, ANGALAKUDITTI RAMA DEVI
W/o. CHANDRA SEKHARA RAO(Old Name)
Resident of 2-137, Ramalayam Veedhi, Near Ramalayam, Tallur, Prakasam District, Andhra Pradesh.
I Have changed my surname as
ANGALAKUDITI RAMA DEVI
W/o. CHANDRA SEKHARA RAO(New Name)
Hence after my name is Know as
ANGALAKUDITI RAMA DEVI
W/o. CHANDRA SEKHARA RAO(New Name)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE
Dispute No. 77 of 2024

M/s. SRI SAI ANJANA CHIT FUNDS INDIA PVT LTD., Ongole. represented by its Foreman/ Branch Manager **Bandi Chandra Rao** being authorized person. - Disputant
Versus
1.Mr. Katta Srinivasulu Reddy
& 4 Others - Opponents.

Notice

To,
Opponent:1 Mr.**Katta Srinivasulu Reddy,** S/o. **Venkata Rami Reddy**, aged about 26 Years., Resident at D.No: 1-26, Nannurupadu Village, Kondepi Mandal, Prakasam District-523270 // D.No: 8-178A, Pubg Fashions, 1st Floor, RCC Building M.M Road, Ongole Posts Mandal, Prakasam District-523001.
Opponent:4 Mr. **Peddireddy Janardhana Reddy,** S/o. **Venkateswara Reddy,** aged about 40 Years., Resident at D.No: 10-5, Devi Reddy Palem Village, K.Uppalapadu Post, Kondepi Mandal, Prakasam District-523279.
Opponent:5 Mr. **Katta Venkata Rami Reddy,** S/o. **Krishna Murthi,** aged about 55 Years., Resident at D.No: 1-26, Nannurupadu Village, Kondepi Mandal, Prakasam District-523270.

Whereas the above named disputant has instituted a claim for Rs.1,61,639/-(Rupees One Lakh Sixty One Thousand Six Hundred and Thirty Nine Only) against you. You are hereby summoned/noticed to appear in this tribunal (Deputy Registrar of chits) in person on21-01-2025 at the office of Deputy Registrar of Chits, O/o. District Registrar Office, Door No.2-398/25, K.P.R Plaza, Old Guntur Road, Ongole, Prakasam District. At 11.00 AM in the morning, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you are intend to rely in support of your defence. Take notice that, in default of your appearance on the above day before mentioned, the claim will be heard and determined in your absence.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE
Dispute No. 76 of 2024

M/s. SRI SAI ANJANA CHIT FUNDS INDIA PVT LTD., Ongole. represented by its Foreman/ Branch Manager **Bandi Chandra Rao** being authorized person. - Disputant
Versus
1. Mrs. Potluri Sree Divya
& 3 Others - Opponents.

Notice

To,
Opponent:1 **Mrs. Potluri Sri Divya,** W/o **Venkata Rajasekhar,** aged about 32years., Resident at D.No:42-1-194-19, East Kammapalem, Near Dinala Bavi, Ongole - 523001, Prakasam, Andhra Pradesh.
Opponent: 2 **Mr. Potluri Venkata Rajasekar,** S/o **Vijaya,** aged about 38years, Resident at D.No: 42-1-194-19, East Kammapalem, Near Dinala Bavi, Ongole - 523001, Prakasam, Andhra Pradesh.
Opponent: 3 **Mr. Divi Rosaiah,** S/o **Venkateswarlu,** aged about 44years, resident at D.No: 1-42, East Bazar, Ilavara Gramam, Kondapi Mandal-523271, Netivaripalem, Prakasam District, AP.
Opponent:4 **Mr. Attluri Prasanth Raju,** S/o **Salman Raj,** aged about 39years, Resident at D.No: 1-607/9, Kesavaraju Kunta, Ongole - 523001, Prakasam, District, Andhra Pradesh.

Whereas the above named disputant has instituted a claim for Rs. 31,579/-/-(Rupees Thirty One Thousand Five Hundred and Seventy Nine Only) against you. You are hereby summoned / noticed to appear in this tribunal (Deputy Registrar of chits) in person on 21-01-2025 at the office of Deputy Registrar of Chits, O/o. District Registrar Office, Door No. 2-398/25, K.P.R Plaza, Old Guntur Road, Ongole, Prakasam District.at 11.00 AM in the morning, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you are intend to rely in support of your defence.Take notice that, in default of your appearance on the above day before mentioned, the claim will be heard and determined in your absence.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

దారి దోపిడీ దొంగల ముఠా అరెస్టు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

ప్రజాశక్తి- బాపట్ల

రాత్రి సమయంలో దారి కాచి దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను బాపట్ల రూరల్ పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్‌పి రామాంజనేయులు తెలిపారు. సానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి వివరాలను వెల్లడించారు. ఈనెల 6న బాపట్ల పట్టణంలోని ధనలక్ష్మి రైస్ మిల్లు వద్ద నుంచి ఓ లారీ వరిపొట్టు (ఊక) లోడుతో దుగ్గిరాల కాపీ ఫ్యాక్టరీ కి బయలుదేరింది. లారీ బాపట్ల మండలం కొండు బొట్ల పాలెం క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి ఇద్దరు వ్యక్తులు ట్రాఫిక్ సమయంలో ఉపయోగించే బారికేడ్లను రోడ్డు అడ్డంపెట్టారు. లారీని ఆపి డ్రైవర్ ను గాయపరిచి అతని వద్ద నుంచి రూ.1,500 నగదు, సెల్ ఫోన్లు లాక్కున్నారు. బాధితుడు, ప్రకాశం జిల్లా మద్దిపాడుకు చెందిన లారీ డ్రైవర్ రావూరి వాసు ఫిర్యాదు మేరకు రూరల్ సిఐ



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రామాంజనేయులు

కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితులు బాపట్ల 4వ వార్డుకు చెందిన షేక్ మదార్, బాపట్ల అంబేద్కర్ నగర్ ఉప్పరపాలెంకు చెందిన చేగూడి ఆనందబాబు, బాపట్ల పట్టణం రైలు పేట మహాలక్ష్మి అమ్మవారి చెట్టు ఏరియాకు చెందిన మహమ్మద్ ఇక్బాల్ , బాపట్ల పట్టణం శాంతినగర్‌కు చెందిన షేక్ బాషిద్‌గా గుర్తించారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ దొంగిలించిన సెల్ ఫోన్‌ను అమ్మేందుకు బాపట్ల ఓ మొబైల్ షాప్ వద్ద నిందితులు వచ్చారు. బాపట్ల రూరల్ సీఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. నిందితులపై తెనాలి జిఆర్‌పి పోలీస్ స్టేషన్, బాపట్ల, చీరాలలో అనేక కేసులు నమోదైద ఉన్నట్లు డిఎస్‌పి తెలిపారు. నిందితులను చాక చక్యంగా పట్టుకున్న రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిఎస్‌పి రామాంజనేయులు అభినందించారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఒఎంసి అధికారులు మాట తప్పారు.!

(మొదటిపేజీ తరువాయి)

పేరు మార్చి సూపర్‌వైజర్లుగా విధుల్లో నియమిస్తామని హామీ ఇచ్చారు. మేస్త్రీలు దీక్షలు విరమించాలని కోరారు. అధికారుల మాట నమ్మిన మేస్త్రీలు దీక్షలను విరమించారు. అప్పట్లో పారిశుధ్య విభాగం అధికారులే దగ్గరుండి కార్మికుల దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ తంతు జరిగి దాదాపు 20 రోజులైనా ఇప్పటివరకు మేస్త్రీలను విధుల్లోకి తీసుకోలేదు.

కొత్త వారిని విధుల్లోకి తీసుకునేందుకు సన్నాహాలు.?

మేస్త్రీలను శాశ్వతంగా తొలగించి వారి స్థానంలో కొత్తగా పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకునేందుకు కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. కొత్తగా తీసుకునే కార్మికులను నైట్ శానిటేషన్, ఇతర పారిశుధ్య డివిజన్లలో నియమించేలా పథక రచన చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మేస్త్రీలను తొలగించడం ద్వారా ఆప్కాస్‌లో ఏర్పడిన ఖాళీల స్థానంలో కొత్తవారిని తీసుకుంటారని కార్పొరేషన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

వీధినపడనున్న మేస్త్రీల కుటుంబాలు

ప్రభుత్వం, అధికారుల నిర్ణయంతో మేస్త్రీల కుటుంబాలు వీధిన పడనున్నాయి. దాదాపు 106 మంది కార్మికుల కుటుంబాలు కష్టాల్లోకి నెట్టబడ్డాయి. ఇప్పటికే నాలుగైదు మాసాలుగా మేస్త్రీలకు జీతాలు ఇవ్వడం లేదు. వారంతా అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నారు. ఇప్పుడు వారిని శాశ్వతంగా తొలగిస్తే 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న మేస్త్రీలు ఒక్కసారిగా వీధులపాలు కానున్నారు.

భయపడొద్దు.!

(మొదటిపేజీ తరువాయి)

తుంపర్ల నుంచి..

- వైరస్ బారిన పడిన వారికి సన్నిహితంగా మెలగడం
- ఆ చేతులతో ముక్కు, కళ్లు, నోటిని తాకినప్పుడు..

నివారించండి ఇలా...

- ప్రజలు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి
- జన సమూహాలు దూరంగా ఉండాలి
- సామాజిక దూరం పాటించాలి
- చేతులను తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్లు కడుక్కోవాలి
- చేతులను శుభ్రం చేసుకోకుండా నోరు, ముక్కు, కళ్లను తాకవద్దు
- ఏవైనా లక్షణాలు కనిపిస్తే వైద్యుని సంప్రదించాలి

అప్రమత్తమైన వైద్య, ఆరోగ్య శాఖ

హెచ్‌ఎంపివిపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో వైరస్ వ్యాప్తి, నివారణపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులకు సంబంధించిన మందులను ఆయా పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు.

రూ.78 కోట్ల సర్‌ఛార్జి భారం

(మొదటిపేజీ తరువాయి)

వినియోగదారుని మొబైల్ నుంచి ఐవిఆర్ఎస్ (వాయిస్ రికార్డింగ్ పద్ధతి) పద్ధతి ద్వారా లేక, మెసేజ్ రూపంలోనూ నమోదు చేసుకునే సాంకేతిక వ్యవస్థ ప్రభుత్వం వద్ద ఉంది. అటువంటి చర్యలు చేపట్టవలసిన ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ కన్నా ప్రజలను మభ్యా ఎట్టి సర్ ఛార్జీల భారం మోపే చర్యలకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిస్కమ్‌ల పరిధిలోని సబ్‌డివిజన్లలో విద్యుత్ కొనుగోళ్లు, సరఫరాకు సంబంధించిన వ్యత్యాసం వల్ల సుమారు 10 శాతం నుంచి 21 శాతం వరకు నష్టాలు వాటిల్లినట్లు ఆయా డిస్కంల పరిధిలో అధికారులు ఏపీఆర్‌సికి నివేదికలు అందించాయి. ఆ నష్టాలను పూరించేందుకు సర్‌ఛార్జీలను వినియోగదారుల నుంచే వసూలు చేయాలని ప్రభుత్వానికి నివేదించింది. దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది .

11.4 లక్షల గహ వినియోగదారులపై..

ఏపీ ఆర్‌సి ఇచ్చిన నివేదికల ప్రకారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 11,14,879 గహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా గత ఏడాది 325 మిలియన్ యూనిట్లు వాడినట్లు పేర్కొన్నారు. ఈ వాడకం ప్రకారం ఈ జనవరి పంపిణీ చేసిన బిల్లుల ప్రకారం 2022 సంవత్సరానికి సంబంధించి 10.79 శాతం, 2023కు సంబంధించి 17 శాతం, 2024 సంవత్సరానికి సంబంధించి 10.88 శాతం ఎఫ్‌పిఇసిపి ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు 10.18 శాతం మొత్తం కలుపుకొని సుమారు 50 శాతం అదనంగా చెల్లించాలి. జనవరిలో వినియోగదారులకు పంపిణీ చేసిన బిల్లులు పరిశీలిస్తే యూనిట్‌కు సగటున రూ. 2.07 పెరిగింది. ఈ లెక్కల ప్రకారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గహ వినియోగదారులకు 11.14 లక్షల వినియోగదారుల విద్యుత్ వాడకం సుమారు 325 మిలియన్ యూనిట్లపై సగటున నెలకు సుమారు రూ.6.50 కోట్ల చొప్పునఏడాదికి రూ.78 కోట్ల సర్‌ఛార్జీ భారం పడనుంది.

నిత్యావసరాల ధరలపై ప్రభావం..

సర్ ఛార్జీల పేరుతో 50 శాతం విద్యుత్ బిల్లులు పెరిగితే ఆ ప్రభావం నిత్యవసరాలపై పడే ప్రమాదముంది. ఈ పాటికే ఉత్పత్తి కొరత పేరుతో ధరలు పెరిగాయి. విద్యుత్ ఛార్జీల భారం వ్యాపార వర్గాలు, వాణిజ్య సంస్థలపై పడినప్పుడు అనివార్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచే అవకాశం లేకపోలేదు.

సర్‌ఛార్జీలు రద్దు చేయాలి....

చీకటి శ్రీనివాసరావు, కన్వీనర్
పట్టణ పౌరసంఘాల సమాఖ్య..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించన విద్యుత్ టారిఫ్ పెంపును ఉప సంహరించాలి. ప్రజాభిప్రాయ సేకరణలో వినియోగదారులందరినీ భాగస్వామ్యం చేయాలి. ప్రజాభిప్రాయ సేకరణలో పారదర్శకతను పాటించాలి. పూర్తి స్థాయి అభిప్రాయ సేకరణ పూర్తయ్యేవరకు విద్యుత్ సర్‌ఛార్జీలను రద్దు చేయాలి...

మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సిఐ కె.వెంకటరావు తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ముగ్గులు, పరుగు, మ్యూజికల్‌చైర్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మంచి శుభ పరిణామన్నారు. ఎంపిడిఒ జ్యోతిర్మయి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. పండుగల విశిష్టత గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు లీగల్ కోఆర్డినేటర్ కెవి.భాస్కర్, ఎపిఎం టి.హనుమంతరావు, తహశీల్దారు కె.రవిబాబు, ఎస్ఐ పట్టాభి రామయ్య, ఎఒ లావణ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నాగభోతు సుజాత, టిడిపి నాయకులు చేవూరి వాసు రెడ్డి, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కమిషనర్

బహుమతులు అందజేత

ప్రజాశక్తి -బాపట్ల

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించి రానున్న తరాలకు తెలియజేసేందుకు రంగవల్లుల లాంటి సాంప్రదాయ ముగ్గుల పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు మున్సిపల్ కార్యాలయం వద్ద బహుమతులు అందజేశారు. విజేతలు నాయుడు పార్వతి , కాకర్ల రాజేశ్వరి , ఇళ్ల అపర్ణకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి మహిళను ప్రోత్సహించేందుకు కన్సలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిఇ కష్ణారెడ్డి, మేనేజర్ పి. లక్ష్మయ్య, సిఎంఎం నర్రా సుబ్రహ్మణ్యం, సిఒలు నవ క్రాంత్, మీరా కుమారి, విజయలక్ష్మి, అక్కల నాగ వరలక్ష్మి, ఆర్‌పిలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ..

వెండి, ఇత్తడి సామగ్రి అపహరణ

ప్రజాశక్తి- దొనకొండ

గుర్తుతెలియని ఆలయం తలుపులు పగులగొట్టి సుమారు రూ.2 లక్షల విలువైన వెండి, ఇత్తడి, బియ్యం బస్తాలను అపహరించారు. ఈ ఘటన మండల పరిధిలోని పెద్దన్నపాలెం చెరువుకట్టపై వెలసిన శ్రీ కృష్ణుడి దేవాలయంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. అందింన వివరాల ప్రకారం... గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయానికి చెందిన ఐరన్ తలుపు తాళం పగులగొట్టి లోనిక ప్రవేశారు. ఆలయంలోని హుండీని పగులగొట్టి అందులోని నగదును తీసుకున్నారు. అనంతరం ఆలయం వెనుక ఉన్న గదుల తాళాలు పగులకొట్టి అరకేజీ బరువైన నాగమయ్య వెండి పడిగలు, 40 ఇత్తడి గంటలు, సీసీ కెమేరాలు, 22 బియ్యం బస్తాలను తీసుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పురాంతకం సిఐ హస్సాన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆల కమిటీ నిర్వాహకుడు బ్రహ్మయ్య పిర్యాదు మేరకు ఎఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ఎలుకల మందు తిని బాలుడు మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

తినే వస్తువుఅని పొరపాటును ఎలుకల మందు పేస్టును తిని ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మేదరమెట్లలోని తమ్మవరం రోడ్డులోనున్న వాటర్ ట్యాంకు వద్ద సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... వాటర్ ట్యాంకు సమీపంలో ఉండే దుర్గారావు కుమారుడు నాగరాజు (2) ఈనెల 4న ఆడుకుంటూ రోడ్డు ప్రక్కన పడేసిన ఎలుకల మందు పేస్టును తిన్నాడు. ఈ విషయాన్ని గమనించి స్థానికులు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగరాజు మంగళవారం చనిపోయాడు. వైద్యశాల నుంచి అందిన సమచారం మేరకు మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

హెచ్‌ఎంపివి వైరస్‌పై అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ఆదేశాలు మేరకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డైరెక్టర్ మామిడిపాక హరిప్రసాదరావు ఆధ్వర్యంలో హెచ్‌ఎంపివి వైరస్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. బెంగళూరు, గుజరాత్ ప్రాంతాల్లో హెచ్‌ఎంపివి వైరస్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ తరుణంలో ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. మాస్కులు ధరించారు. పిల్లలు, వద్ధులకు దగ్గు, జలుబు, జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ సోమేశ్వర దేవి సూచించారు. అనంతంర మాస్కులు, శానిటైజర్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమేశ్వర్ దేవి, కంభం మార్క్, జూపూడి మార్కు, కొత్తూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ అధ్యక్షతన సచివాలయం సిబ్బందితో సర్వేలు, పథకాలపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీ ఐవిఆర్ఎస్ సమాచారం, హౌస్ హోల్డ్ టాకింగ్ సర్వే, పిపిసిఎస్ సర్వే, పిఆర్ వన్ ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపిడిఒ ఎస్ వెంకట రమణ మాట్లాడుతూ గ్రామాలలో ఈనెల 8, 9 ,10 తేదీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న గొరిగపూడి, ఓలేరు, పెద్దపులివర్రు, కన్నెగంటి వారి పాలెం, రాచూరు గ్రామాలు, 9న ఆళ్ళమూడి, కోనేటిపురం, సూరేపల్లి, ఐలవరం, భట్టిప్రోలు, 10న పెదలంక, పెసర్లంక, చింతమోటు, వెల్లటూరు, పల్లెకోన గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి టి.ఊహారాణి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు అరికట్టాలి

సిఐటియు నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - అమృతలూరు

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులను తక్షణమే అరికట్టాలని సిఐటియు నాయకులు జి. సుధాకర్, బి. అగస్టీన్, జి. నాగరాజు డిమాండ్ చేశారు. భట్టిప్రోలు హనుమాన్ సెంటర్‌లో అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న పుష్పలత పై స్థానిక నాయకులు రాజకీయ కక్షతో లేనిపోని ఆరోపణలు చేస్తూ అధికారులపై ఒత్తిడి తెచ్చి మూడుసార్లు మెమోలు ఇప్పించడం సరైనది కాదన్నారు. పుష్పలతపై రాజకీయ వేధింపులు అరికట్టాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మెమోలపై వివరణాత్మక దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెమోల జారీపై సంబంధిత అధికారులు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని ప్రజలను విచారించకుండా ఆమె ఇంటికి పంపి రాజకీయ నాయకుల దగ్గరుండి విచారణ జరిపించటాన్ని వారు ఖండించారు. ఆయా సక్రమంగా పనిచేయకపోయినా, విధులలో నిర్లక్ష్యం వహించినా, పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించినా, కేంద్రంలో పరిశుభ్రత చూపించకపోయినా ఆ కేంద్రం పరిధిలోని ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉందన్నారు. అయితే అందుకు భిన్నంగా రాజకీయ నాయకులు రాతపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేయడం, కక్ష సాధింపు కాదా అని వారు వినతిపత్రంలో ప్రశ్నించారు. గత ఏడేళ్లుగా పనిచేస్తున్న పుష్పలతపై ఏనాడు ఫిర్యాదులు రాలేదని తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకూ మూడుసార్లు ఫిర్యాదులు చేయటం, మెమోలు జారీ చేయడం పట్ల రాజకీయ కక్ష సాధింపు స్పష్టంగా కనిపిస్తుందని వారు ఆరోపించారు. దీనిపై అధికారులు పునరాలోచించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు



దరఖాస్తు అందజేస్తున్న సిఐటియు నాయకులు

అసైన్డ్ భూముల సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-బల్లికురవ

కూకట్లపల్లి యానాది కాలనీలో అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు రవినాయక్‌కు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని కూకటకపల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యానాది కాలనీ వాసులు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా తమ సమస్య వింటున్నారే కానీ పరిష్కరించిన దాఖలాలు లేవని వాపోతున్నారు. తహశీల్దారు కార్యాలయం ఎదుట గతంలో వంటా వార్పులు, ధర్నాలు నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. సిపిఎం నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యానాది కాలనీ వాసుల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అన్యాక్రాంతమైన దళితుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం సిపిఎం కార్యకర్తలు పావులు రమణయ్య, గొల్లపూడి అంజయ్య బాధితులతో కలిసి తహశీల్దారుకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేమూరు : మండలపరిధిలోని పోతుమర్రు, పులిచింతల పాలెం గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పోతుమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో రైతుల వద్ద నుంచి తహశీల్దారు సుశీల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుశీల మాట్లాడుతూ మంగళవారంతో వేమూరు మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిసినట్లు తెలిపారు. మొత్తం 197 అర్జీలు రాగా అందులో 106 అర్జీలను పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ సదస్సుల విజయవంతానికి సహకరించిన అధికారులు, రైతులకు తహశీల్దారు కృతజ్ఞతలు తెలిపారు.



అర్జీ అందజేస్తున్న సిపిఎం నాయకులు

77 శాతం అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి-బల్లికురవ

మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను 77 శాతం పరిష్కరించినట్లు తహశీల్దారు రవినాయక్ తెలిపారు. 20 సచివాలయాల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 235 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అందులో 160 అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు. మరో 75 అర్జీలు పరిష్కరించాల్సిఉందన్నారు. అందులో ఎక్కువ భాగం సర్వేకు సంబం ధించిన అర్జీలు ఉన్నట్లు తెలిపారు. వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దారు రవినాయక్ తెలిపారు.

భూసమస్యలు పరిష్కరించే ఉద్దేశం

ప్రభుత్వానికి లేదు : సిపిఎం

ప్రజాశక్తి-మార్టూరు

భూసమస్యలు పరిష్కరించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మాత్రమే రద్దుచేయాలని చూస్తుందని సిపిఎం మండల కమిటీ తెలిపింది. గతంలో చేపట్టిన రీసర్వేను రద్దు చేయకుండా ఆస మయంలో చోటు చేసుకున్న తప్పులను మాత్రమే సరిదిద్దుతామని చెప్పడం రైతులకు ఇక్కట్ల గురి చేయడమేనని పేర్కొంది. భూ సమస్యలను నిజంగా పరిష్కారం చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూ సర్వే, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన భూముల కంప్యూటీకరణను రద్దుచేయాలన్నారు. అంతకు పూర్వం ఉన్న రెవెన్యూ రికార్డులు ప్రకారం పట్టాదారు పుస్తకాల లాగే జాయింట్ సర్వే నెంబరును విడగొట్టి భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతుల సమక్షంలో ఎవరి భూమి వారికి హక్కు కల్పిస్తూ సబ్ డివిజన్ చేసి హక్కు పత్రాలను మంజూరు చేస్తేనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రెవెన్యూ అధికారులు తప్పుచేసి మరలా భూమి కొలతల కోసం చలానా కడితేనే సరిచేసి వారికి హక్కు పత్రాలను ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు కె.రామకోటేశ్వరరావు, వై.రాంబాబు బి. హనుమంతరావు, గపూర్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే సహించేది లేదు

- నాకు, ఎంపీ కి మధ్య ఎలాంటి విభేదాలు లేవు
- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ప్రజాశక్తి- బాపట్ల

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించే వారు ఎంతటి వారైనా వదిలి లేదన్నారు. వారిపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి కార్య కమాలకు సంబంధించి 45 ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములు ఆక్రమించి రహదారులుగా మార్చి ప్రైవేటు భూములను వెంచర్లగా మారిస్తే సహించేది లేదన్నారు. రెండు మూడు రోజులలో రియల్ ఎస్టేట్ సంబంధించి నూతన విధివిధానాలు వస్తున్నాయని వాటిని అనుసరించి లేఅవుట్లు వేసి నిబంధనల ప్రకారం ప్లాట్లు విక్రయాలు జరపాలన్నారు. బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ తన మధ్య ఎలాంటి విభేదాలు లేవని పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తుంటే బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తున్నట్లు చెప్పారు. పరస్పర చర్చల ద్వారా అభివృద్ధిపై ప్రణాళికతో ముందుకు వెళ తున్నామన్నారు. పట్టణంలోని పురపాలక సంఘానికి సంబంధించిన స్థలాలను గుర్తించి మొదటి అంతస్తు షాపులుగా నిర్మించి,రెండో అంతస్తులో అధికారుల నివాసాలను నిర్మిస్తామని చెప్పారు. తాను ఇటీవల ఓ కార్యక్రమంలో స్నేహితులతో కలిసి సరదాగా ఉండడాన్ని కొందరు మీడియా మిత్రులు తప్పుగా భావించి అసత్య ప్రచారాలు చేశారని ప్రజా ప్రతినిధులకైనా,ప్రజలకైన భారత రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. తమ పరిధిలోనే తాము నడుచుకుంటున్నామని, సరదాగా ఉండడం తప్పా అని,మీడియా మిత్రులు ఏలాంటి తప్పులు చేయకుండా ఉంటారా అని ప్రశ్నించారు. త్వరలోనే పట్టణంలోని శివాలయం నిర్మాణం, భావదేవుడి రథ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న సుమంత్

'సెయింట్ ఆన్స్'లో వర్క్‌షాపు

ప్రజాశక్తి-వేటపాలెం

ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఏర్పడినట్లు బెంగుళూరులోని బోచ్ కంపెనీ సీనియర్ ఇంజినీర్ ఉప్పల సుమంత్ తెలిపారు స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగ విద్యార్థులకు ఐఒటి ఇండస్ట్రీయల్ అప్లికేషన్స్‌పై మంగళవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక రంగంలో ఐఒటి అత్యంత ప్రాధాన్యత వహిస్తుందని తెలిపారు. ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇండస్ట్రీయల్ అప్లికేషన్స్‌లో ఐఒటి యొక్క ప్రాముఖ్యతను ప్రయోగ పూర్వకంగా విద్యార్థులకు వివరించారు. ఆర్డినో నోడ్ యంసియు అప్లికేషన్స్‌పై విద్యార్థులు ప్రయోగాలు నిర్వహించారు ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్‌కు నేడు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధునిక ఎలక్ట్రానిక్స్ రంగంలో ఐఒటి ఇండస్ట్రీయల్ అప్లికేషన్స్‌లో శిక్షణ పొందిన వారికి పలు బహుళజాతి కంపెనీలలో అత్యధిక వేతనాలతో పాటు డిమాండ్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం అధ్యాపకులు, బి టెక్ మూడో సంవత్సరం విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు, ఇసిఇ విభాగాధిపతి డి. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివన్నారాయణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పంచాయతీ కార్యాలయం మీదుగా ఎంపిడిఒ కార్యాలయం వరకూ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి. ప్రసాద్ రామకృష్ణ , ఉమ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదుపై శిక్షణ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మార్కెట్ యార్డు ఆవరణలో ఎడిఎ ఎన్.మోహనరావు అధ్యక్షతన సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఆర్ఎస్‌కె సిబ్బందికి ఈ క్రాప్ నమోదుపై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన ప్రతి పంటకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు పంట నష్ట పరిహారం, పంట రుణాలు, అన్నదాత సుఖీభవ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఎఒ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వరిధాన్యం బస్తాను రూ.1,740 ఆర్ఎస్‌కె కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకొల్లు ఎఒ వేణు మాట్లాడుతూ ఆర్ఎస్‌కె సిబ్బంది పంటకోత ప్రయోగాలు చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కారంచేడు ఎఒ సుధీర్‌బాబు,విఎఎలు,విహెచ్ఎలు,ఎంపిఇఒలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
బుధవారం 8 జనవరి 2025



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని కొత్తపట్నం బస్టాండ్‌లో ఇటీవల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10 లక్షల వ్యయంతో కొత్తపట్నం బస్టాండ్‌లో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ ఇంజనీర్ చంద్రయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుధాకర్, టిడిపి స్థానిక నాయకులు తిరుపతిరావు తదితరులు ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

టెక్నికల్ ఆఫీసర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎ.పి. టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్, ప్రకాశం జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కన్‌స్ట్రక్షన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.అబుద్‌అలీమ్ విచ్చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు, కార్యదర్శి కె.శ్రీనివాసులు, ట్రెజరర్ సిహెచ్.వెంకటరమణ పాల్గొన్నారు.

రుణాల కోసం బీసీలు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

2024-25 సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈ నెల 8వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకోవాలని దోర్నాల ఎంపిడివో నాసర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏసీ, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దోర్నాల మండలానికి బీసీలకు 23 యూనిట్లు, ఈబీసీలకు 11 యూనిట్లు మంజూరయ్యాయని, వాటి వివరాలు సచివాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలంలోని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని చిలకచర్ల ఎర్రగూడెం చెంచుబోడులో మంగళవారం ఎన్ఆర్ఎల్ఎం బ్రాక్ సీనియర్ స్పెషలిస్ట్ ఉషారాణి మాట్లాడుతూ చెంచు గూడెంలోని ప్రజల మహిళలు అక్షరాభివృద్ధితో పాటు ప్రభుత్వ పథకాలు అందుకొని ఉపాధి అవకాశాలు పెంచుకొని కుటుంబాలను నడిపించాలని కోరారు. అనంతరం చిలకచర్ల గూడెంలో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మహిళలతో మాట్లాడుతూ కుటుంబంలోని బాలలతో ముచ్చటిస్తూ వారిని అక్షరాస్యులుగా చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ టి రవికుమార్, ఉన్నతి డైరెక్టర్ జి.రాజ ప్రతాప్, ఐబి ప్రాజెక్ట్ ఎల్.వాల్మీకి, డీయుసి బాలసుబ్రమణ్యం, యర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ డి దానం పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

డిప్యూటీ డిఇఒ శామ్యూల్‌జాన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



భోజనం రుచి చూస్తున్న డిప్యూటీ డిఇఒ శామ్యూల్‌జాన్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం పంపిణీలో ప్రభుత్వ మెనూ పాటించి నాణ్యమైన ఆహారం అందించాలని డిప్యూటీ డిఇఒ శామ్యూల్ జాన్ పేర్కొన్నారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వంట వండే పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాత్రలను ప్రతిరోజు శుభ్రపరుచుకుని జాగ్రత్త పరచాలని చెప్పారు. నిల్వ నీటిని వాడకూడదన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులు అందించాలని తెలిపారు. మెనూ నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈవో పి ఆంజనేయులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె రమాదేవి పాల్గొన్నారు.

ముక్కోటి రోజున..

భక్తులకు మెరుగైన సౌకర్యాలు

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ముక్కోటి రోజున భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సూచించారు. మార్కాపురం పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో ముక్కోటి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ వేడుకలు ఈ నెల 9వ తేదీన నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ముక్కోటి వేడుకల్లో ఉత్తర ద్వార దర్శనం కోసం వేలాది మంది జనం రానున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే గతంలో కంటే భిన్నంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. భక్తుల రద్దీ లేకుండా పోలీసులు అవసమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముక్కోటి వేడుకల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ శాఖ అధికారులతో చర్చించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన్నెంపల్లి నారాయణ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



నారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

విలేకరిగా సుదీర్ఘకాలం పని చేసిన వన్నెంపల్లి నారాయణ సేవలు మరువలేనివని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, వన్నెంపల్లి నారాయణ కుమార్తె మహాలక్ష్మమ్మ కొనియాడారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన్నెంపల్లి నారాయణ పదో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నారాయణ నిజాయతీకి నిలువుటద్దం అన్నారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం శ్రమించే వారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పాత్రికేయులు చంద్రశేఖర్‌రెడ్డి, కాశిరెడ్డి, శ్రీనివాసులు, ఏసయ్య, రాములు, రమణ, బద్రి, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రశాంత్, నారాయణ, ఆదాం, గాలిరెడ్డి పాల్గొన్నారు.


కంది, మిర్చి పంటల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని వీరభద్రాపురం, బోయలపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం రైతు సేవా కేంద్రాల వద్ద గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యల్ మాల్యాద్రి రెడ్డి, ఉద్యానశాఖ అధికారి పి ఆదిరెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది రమేష్, అంజి నాయక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మద్దయ్య, మస్తాన్, శివ, నాసరయ్య, నాగలక్ష్మి, రైతులు పాల్గొనారు.

పెద్దదోర్నాల: మండలంలోని యడవల్లి, గంటావానిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మిరప, మొక్కజొన్న, బత్తాయి, మినుము పంటలను సందర్శించారు. రైతులకు ఎన్‌పిఎస్ఎస్ యాప్ గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ఈ పంట నమోదు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, ప్రకతి వ్యవసాయం గురించి రైతులకు చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, విహెచ్ఏ సంధ్యాబాయి, టిడిపి మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జునరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండలంలోని శతకోడు, మర్రివేముల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పి నిర్మలాదేవి మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంటలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. రబీ పంటలకు పంటల బీమా చేయుటకు గడువు తేదిని ఈనెల 15వ తేది వరకు పొడిగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మనాభం, బోడేమ్మ, మస్తాన్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రైతులు వ్యవసాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆర్థికంగా స్థిరపడాలని మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఇడుపురు, బోడపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా క్షేత్ర పర్యటన చేసిన హెచ్.ఓ రమేష్, ఏవో శ్రీనివాసులు బంతి పంటను పరిశీలించి, బంతి పంటలో చేపట్టవలసిన మెళకువల గురించి రైతులకు వివరించారు. వరిగ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఇడుపూరు, బోడపాడు రైతు సేవ కేంద్రం సిబ్బంది సాయిరాం, పావనేశ్వరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాదిగ కులస్తులను క్రిష్టియన్లుగా చూపడం సరికాదని ఎంఆర్‌పిఎస్ నాయకులు చేదూరి సుబ్బయ్య, రాచీటి ప్రసాద్ పేర్కొన్నారు. క్రిష్టియన్లుగా చూపడం పట్ల అభ్యంతరం తెలుపుతూ మంగళవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రాలను ఎంపిడివో బండారు శ్రీనివాసులు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జయరావు, లక్ష్మయ్య, అన్వేష్, విల్సన్, పాలంంకయ్య, యోహాను, జాన్, విల్సన్, చక్రపాల్, రాజు, గురవయ్య, నాసరయ్య, యోసేబు, కృపాదానం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని పటిష్టంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా నిర్వహించాలని పంచాయతీరాజ్ శాఖ కమీషనర్లు సూర్య కుమారి, శివకోటేశ్వరరావు, షణ్ముఖ పేర్కొన్నారు. మంగళవారం వారు ఉపాధి పనులపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల పరిషత్ సమావేశపు భవనంలో ఎంపిడివో బండారు శ్రీనివాసులు, ఐటిడిఏ ఏపీవో కె నాగేశ్వరరావు, జనరల్ ఏపీవో ఎం.శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్లు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని చెప్పారు. కార్యక్రమంలో ఈసీ లక్ష్మా నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మిరప పంటలో కొండ చిలువ కలకలం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంగపాలెం గ్రామంలో నర్సయ్య అనే రైతు పొలంలో ఎనిమిది అడుగుల కొండ చిలువ కలకలం రేపింది. మంగళవారం ఆ మిరప పొలంలో కూలీలు మిరప కాయలు కోసే క్రమంలో కొండ చిలువను చూసి భయబ్రాంతులకు గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని ఫారెస్టు స్నేక్ రిస్క్యూవర్ మల్లికార్జునకు సమాచారం ఇచ్చారు. స్పందించిన మల్లికార్జున హుటాహుటిన గంగపాలెంలోని నర్సయ్య పొలానికి చేరుకున్నాడు. ఆ కొండ చిలువను చాకచక్యంగా పట్టుకొని సంచిలో బంధించాడు. దీంతో కూలీలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్నేక్ రిస్క్యూవర్ మల్లికార్జున మాట్లాడుతూ పాముల వల్ల పర్యావరణం బాగుంటుందన్నారు. పాములు కనిపిస్తే వాటిని చంపకుండా తనకు సమాచారం అందిస్తే వాటిని సురక్షితంగా పట్టుకొని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలిపెడతామమని చెప్పారు. ప్రస్తుతం పట్టుకున్న ఈ కొండ చిలువను కూడా నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి వేస్తామని చెప్పారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. కొనక నమిట్ల మండలంలోని నాగంపల్లి గ్రామ రెవెన్యూ సదస్సు లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ కబ్జాదారుల పాపం పండే రోజు వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో భూ వ్యవస్థను, రెవిన్యూను శాఖను అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. వాటిని చక్కదిద్దేందుకు అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. అసైన్డ్ భూములు, భూ కబ్జాలకు పాల్పడిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ముందే చె ప్పాం, దాని ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. ఇక నుంచి కబ్జాదారులకు బ్యాండ్‌బాజా తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆవుల సురేష్, విఆర్‌ఓలు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ డి.మంజు నాథరెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు, ముండ్ల పాడు గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉప్పలపాడులో 1, ముండ్లపాడులో 26 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో అర్జీలు అందజేసిన ప్రతి ఒక్కరూ తిరిగి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అప్పుడే సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ ధర్మ తేజ, వీఆర్వోలు శ్రీరామ్, మాల్యాద్రి, కాశయ్య, సర్వేయర్ బ్రహ్మానంద రెడ్డి, గురుబ్రహ్మం, సుప్రియ, టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, లాయర్ శ్రీను, ఇండ్ల శ్రీను, షేక్ షాను, జి.కోటిరెడ్డి, ఎం.వెంకట నారాయణ, ఎం.చెన్నారెడ్డి, పులి రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే లక్ష్యంగా రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని తహశీల్దార్ టి.రవి తెలిపారు. మంగళవారం నాటితో శింగరాయకొండ మండలంలోని 10 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తయ్యాయన్నారు. మంగ ళవారం నాడు శానంపూడి సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు 50 పైగా అర్జీలు వచ్చాయి. మండ లంలో 270 పైగా అర్జీలు వచ్చాయి. ఈ అర్జీలు మొత్తం రీ సర్వే సమస్యలే అధికంగా ఉన్నాయని వివరించారు. ప్రతి అర్జీనీ పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా 40 రోజుల్లోపు ఆ సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు. ఎక్కువ శాతం పాసుపుస్తకాలు కావాలని, మూటేషన్ చేయా లని అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ బ్రహ్మం, సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

టంగుటూరు: టంగుటూరు పంచాయతీలో మంగళ వారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జి.ఆంజనేయులు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని జమ్ముల పాలెంలో స్మశాన వాటికకు పోవు దారి సమస్య తీర్చమని అర్జీ ఇచ్చిన వెంటనే పరిష్కరించామని తెలిపారు. టోల్‌గేట్ వద్ద వ్యవసాయ భూముల వద్దకు పోవు దారి పరిష్కరించా మన్నారు. టంగుటూరులో వచ్చిన రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీసర్పంచి బెల్లం జయంతిబాబు, దేవా దాయ కార్యనిర్వహణాధికారి బైరాగి చౌదరి, టంగుటూరు డిప్యూటీ తహశీల్దార్ జక్కంపూడి శ్రీనాథ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని నెన్నూరుపాడులో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ సమస్యలపై 20 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మురళి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, రీసర్వే డీటీ కాశయ్య, సర్వేయర్ రాజు, ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్వో, సర్వేయర్లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బినామీ పట్టాలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలంలో స్థానికేతరుల పేరుతో ఉన్న బినామీ పట్టాలను రద్దుచేసి పేదలకు పంచాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మిట్టపాలెం రెవెన్యూ సదస్సులో హనుమంతునిపాడు తహశీల్దార్ దిలీప్ కుమార్‌కి సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2002న నవంబర్ 14వ తేదీ హాజీపురం మిట్ట పాలెం భూ కుంభకోణంపై ఆందోళన కార్యక్రమానికి ప్రారం భించడం జరిగిందని తెలిపారు. 211 ఎకరాలను 2005లో రద్దు చేయుటకు నాటి రెవిన్యూ అధికారి కందుకూరు ఆర్డీవో గారికి హనుమంతునిపాడు మండలం ఎమ్మార్వో ఫైల్ ఫైనల్ చేసి పంపించారని నేటికీ ఆ భూములను రద్దు చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణమే బినామీ పట్టాలను రద్దుచేసి భూమిలేని స్థానిక పేదలకు పంపిణీ చేయాలని వీరు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పేదలతో మరో ప్రతిఘటన కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాచూటి పెద్దన్న, పెద్ద బాల గురవయ్య, రమణయ్య తోపాటు స్థానిక పేదలు పాల్గొన్నారు.



తనికీ చేస్తున్న అధికారులు

బినామీ పేర్లతో మస్టర్లు

ప్రజాశక్తి-కొండపి

బినామీ పేర్లుతో మస్టర్లు, కొలతలలో తేడాలు ఉన్నట్లు సామాజిక తనిఖీలో బయటపడ్డాయి. మండలంలోని పెదకండ్లగుంట, నెన్నూరుపాడు, అనకర్లపూడి, గుర్రపడియ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం అధికారులు గ్రామ సభను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెదకండ్లగుంట, గుర్రపడియ గ్రామాలలో అవకతవకలు జరిగినట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు, ఎంఈవో రామారావు, డీఆర్పీలు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

ఫ్రెండ్స్ ఫౌండేషన్ కమిటీ ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. యేండ్లురి సురేష్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు మంచి భోజనం ప్యాకెట్, మంచినీటి బాటిల్ అందించటం జరిగింది. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాలను చేసి పేదలకు సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గోకులం షెడ్లను జనవరి 15వ తేదీలోపు పూర్తిచేయాలని ఎంపీడీవో డి.జయమణి అన్నారు. మంగళవారం మండలంలోని శానంపూడిలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్లను పరిశీలించారు. ఒక్కొక్క షెడ్డుకు రూ.2.30 లక్షలు ఉపాధి హామీ నిధులతో ద్వారా మంజూరు చేయటం జరిగిందన్నారు. మండలంలో 48 మంజూరు కాగా ఇప్పటికి 15 మాత్రమే పూర్తయ్యాయన్నారు. జనవరి 15వ తేదీలోపు మిగిలిన వారు కూడా పూర్తి చేయాలని సూచించారు. వీరి వెంట ఏపీవో సుధాకర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులే.. ఉపాధి కూలీలు

ఎఫ్ఏ అనిల్ కుమార్ చేతివాటం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ప్రభుత్వ ఉద్యోగి ఉపాధి హామీ పథకంలో కూలీగా మారిన వైనం హనుమంతునిపాడు మండలం వాలిచెర్ల గ్రామంలో జరిగింది. వాలిచిర్ల గ్రామానికి చెందిన సానికొమ్ము కాశిరెడ్డి పెదచెర్లోపల్లి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మమ్మల్ని ఎవరు ఏం చేస్తారన్నట్లు గత ప్రభుత్వంలో వాలిచర్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన సానికొమ్ము అనిల్ కుమార్ రెడ్డితో కలసి ఉపాధి హామీ పనికి పోతున్నట్లు మస్టర్లు వేయించి లక్ష రూపాయల వరకు తీసుకున్నారు. పీసీ పల్లి మండలంలో ఉపాధి హామీ పథకంలో టిఎగా ఉద్యోగం చేస్తున్న తమ సమీప బంధువు సానికొమ్ము కాశిరెడ్డి గత ఆర్థిక సంవత్సరంలో కూలీ పనులకు వెళ్లినట్లు హాజరు వేసి సుమారు లక్ష రూపాయలు కాజేసిన విషయం బయటపడింది. ఇదే కోణంలో ధనమ్మ అనే మహిళ జెడ్పీ హైస్కూల్ స్వీపర్‌గా పని చేస్తుంది. ఆమెకు కూడా మస్టర్ వేసి ఉపాధి హామీ నిధులు కాజేశారు. గత ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కుమార్ సోదరుడైన అశోక్ మామిడి మొక్కలు నాటినట్లు ప్రభుత్వానికి బిల్లుల ముట్టజెప్పి మొక్కలు నాటకుండనే బిల్లులు డ్రా చేశారు. గట్ల వెంకటేశ్వర్లు ఉపాధి హామీ పథకంలో భాగంగా జామ మొక్కలు మంజూరు కాగా మొక్కలు నాటకుండా నిధులు డ్రా చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. ఈ విధంగా అనిల్ కుమార్ తమ చేతివాటాన్ని ప్రదర్శించి భారీగా అవినీతికి పాల్పడ్డాడు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన అధికారులు, రాజకీయ నాయకులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోల్ రెడ్డి

గ్రామస్తుల ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి-పామూరు

మండల పరిధిలోని నుచ్చుపొత గ్రామంలో కంకర మిల్లు ఎత్తివేయాలని కోరుతూ గ్రామస్తులు ఇచ్చిన వినతి మేరకు మంగళవారం మైన్స్ అండ్ జియాలజిస్ట్ బి.పోలి రెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పోల్ రెడ్డితో గ్రామస్థులు మాట్లాడుతూ కంకర మిల్లు కారణంగా కిడ్నీలు పోయాయని, ఇంటిలో ఉండలేకపోతున్నామని వాపోయారు. కంకర తయారు చేసే క్రమంలో భయంకరమైన శబ్దాలు వస్తున్నాయని ఇంట్లో ఉండలేకపోతున్నామని రామకృష్ణ తెలిపారు. వెంటనే కంకర మిల్లును తొలగించి మాకు న్యాయం చేయాలని గ్రాస్థులు జి.వెంకటేశ్వర్లు, హనీఫ్, రామయ్య, తెలిపారు. గ్రామస్తులు చెప్పిన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని మీకు న్యాయం చేస్తామని తెలిపారు. కంచర మిల్లు యజమాని జనార్ధన్ వద్దకు వెళ్లి అడుగగా పర్మిషన్ రాగానే మిల్లును బదిలీ చేస్తామని తెలిపారు.

లక్ష్మీనరసయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్లకు చెందిన మాజీ ఎంపీటీసీ, సిపిఐ నాయకులు పిల్లి లక్ష్మీనరసయ్య సంస్మరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ న్యాయ వాది ధర్నాసి రామారావు, వామపక్షాల నాయకులు కె.వీరారెడ్డి, జిపి.రామారావు, ఎం.రమేష్, పి.బాలనరస య్య, దళిత మహాసభ నాయకులు ధర్నాసి పెద్దన్న, పందిటి ఏసేబు, ఎద్దు నగేష్, టెంట్‌హౌస్ రాము, దర్జీల సంఘం సంఘం మాజీ అధ్యక్షులు పి.చిన్న, బిఎస్పీ వినుకొండ, నియోజకవర్గ ఇన్‌చార్జి మిరియాల కొండయ్య, పలువు నాయకులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.ర మేష్ మంగళవారం కొనకనమిట్ల ఆయన స్వగృహంలో జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కమ్యూనిస్టు పార్టీలో పని చేసిన వ్యక్తి అని కొనియాడారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది గ్రామా ల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో రంగ సుబ్బా రాయుడు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. గ్రామాలలో తాగు నీటి పరిస్థితి, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

పరిహారం చెక్కు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ఇట్టా వెంకట్రావు కుటుంబానికి మంత్రి స్వామి మంగళవారం రూ.5 లక్షల చెక్కు అందజేశారు. చిర్రికూరపాడుకు చెందిన ఇట్టా వెంకట్రావు గతేడాది అక్టోబర్ 1న విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందారు. తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు.



మాట్లాడుతున్న డీఈవో కిరణ్ కుమార్

పరీక్షలకు సన్నద్ధం కావాలి

డీఈవో కిరణ్ కుమార్

ప్రజాశక్తి-మద్దిపాడు

విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని డీఈవో కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని లింగంగుంట జడ్పీ హైస్కూల్‌ను మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పది పరీక్షలు సమీపిస్తున్నాయని విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డీఈఓ వెంట హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
బుధవారం 8 జనవరి 2025

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి- సంతమాగులూరు

రబీసీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ లావణ్య తెలిపారు. మండల పరిధిలోని కొప్పరం, సజ్జాపురం గ్రామా లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ సంతమాగులూరు, ఏల్చూరు, వెల్లలచెరువు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఏల్చూరు పిఎసిఎస్ నుంచి ఇప్పటికే 24 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. దానికి సంబంధించిన నగదును రెండు రోజులలోపు రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



చెరుకూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పర్చూరు : మండల పరిధిలోని గొల్లపూడి మరియు అడుసుమల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శనగ పంటలోవచ్చే శనగ పచ్చ పురుగు నివారణకు అసిఫెట్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్, లేదా ఫ్లూబెండమైడ్ మందులను పిచికారీ చేయాలన్నారు. ఎండు తెగులు నివారణకు కార్బన్‌డిజం మందును పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోట్ లేదా స్పినెటోరం మందును పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అపరాలు, వేరుశనగ పంటలలో కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం సక్రమంగా నిర్వహించడం ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చునని బాపట్ల జిల్లా వనరుల కేంద్రం డిడిఎ ఎం.విజయనిర్మల తెలిపారు. మండల పరిధిలోని ఆరుంబాక, కావూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఎ విజయనిర్మల, రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు విజయబాబు మినుము, పెసర, వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో సాగు చేసిన అపరాలు, వేరుశనగ పంటలలో కలుపు యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. వేరుశనగ పంట విత్తిన వెంటనే లేదా ఒకటి రెండు రోజుల లోపు పెండీమిథాలిన్ 30 శాతం ద్రావకం లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ మహేష్ బాబు, ఎఇఒలు ప్రియాంక, మాధవి, రైతులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండల పరిధిలోని వంకాయలపాడు, సుబ్బారెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ వేణుగోపాల్ శనగ పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. శనగ పంటలో శనగ పచ్చపురుగు ఉన్నట్లు తెలిపారు. దాని నివారణకు ఎకరానికి ఫ్లూబెండమైడ్ 40 మిల్లీలీటర్లు లేదా ఇండాక్సికార్బ్ 200 మిల్లీలీటర్లు లేదా రైనాక్సిపైడ్ 60 మిల్లీ లీటర్లు పిచికారీ చేయాలన్నారు. పంట మధ్యలో ఎర పంటలైన బంతి, ఆవాలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సాగు రైతు వెంకటస్వామి, గ్రామ వ్యవసాయసహాయకుడు అలెగ్జాండర్, రైతులు పాల్గొన్నారు.

కొల్లూరు : రబీ సీజన్‌లో మొక్కజొన్న మరియు జొన్న పంటలు సాగు చేసుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ వెంకటేశ్వరరావు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రబీ సీజన్‌లో మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాల ద్వారాకొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు ప్రభుత్వ ధకాలకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కారంచేడు : శనగ పంటలో ఎండు తెగులు పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని ఎఒ కె. సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని ఆదిపూడి, ఎర్రంవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ తెగుళ్లను తట్టుకొనే రకం శనగ విత్తనాలను రైతులు విత్తుకోవాలన్నారు. శనగ పంట సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. పంట మార్పిడి ద్వారా ఎండు తెగులును అరికట్ట వచ్చునని తెలిపారు. విత్తనాలు విత్తే సమయంలో తప్పనిసరిగా ట్రైకోడెర్మా విరిడితో విత్తనశుద్ధి చేయాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి అలేఖ్య మాట్లాడుతూ మిరప పంటలో కొమ్మ తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ వ్యవసాయ అధికారి శాంతి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అద్దంకి : మొక్కజొన్నలో కత్తెరపురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎఒ కొర్రపాటి వెంకటకష్ణ తెలిపారు. మండల పరిధిలోని గోవాడ మరియు చిన కొత్తపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ కోసం ఏమమెక్టిన్ బెంజోయేట్ ఒక గ్రాము లీటర్ నీటిలో కలిపి మొన్నజొన్న మొవ్వులో పడేటట్లు పిచికారీ చేయాలన్నారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్‌నమోదు చేయించుకోవాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి దీప్తి మాట్లాడుతూ మిరపలో రసం పీల్చే పురుగు నివారణకు వేపనూనె పిచికారీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, సాయి బాబు,మానం మురళీ మోహన్, దాసు పాల్గొన్నారు.



నూతన కమిటీ ఇదే

ఐఎఎల్ నూతన కమిటీ ఎన్నిక


ప్రజాశక్తి - రేపల్లె

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా రేపల్లె ఏరియా నూతన కమిటీ ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా సమావేశం పట్టణంలోని తాలూకా కార్యాలయాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించి నట్లు సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షుడిగా ఎస్‌డిఎం రబ్బానీ, ప్రధాన కార్యదర్శి పి. నాగాంజ నేయులు, ఉపాధ్యక్షుడిగా గురువిందపల్లి రామారావు, కార్యదర్శిగా మోర్ల కష్ణారావు, సహాయ కార్యదర్శిగా కర్రా ప్రతాప్, గౌరవాధ్యక్షుడిగా పి. భూషణం, మరో నలుగురు కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు సాంబశివరావు తెలిపారు.

నేడు చెరుకుపల్లి మండల సమావేశం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మత్తి దివాకర్ రత్న ప్రసాద్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, హాజరుకావాలని ఆయన కోరారు. అధికారులు సమగ్ర నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు.



ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

ట్రైసైకిళ్లు అందజేత

ప్రజాశక్తి - చీరాల

లెట్స్ హెల్ప్ ఆర్గనైజేషన్ చీరాల వారి ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐ రామిశెట్టి దిలీప్ కుమార్, అనూష దంపతుల సహకారంతో వికలాంగులకు ట్రై సైకిళ్లు మంగళవారం అందజేశారు. స్థానిక వైకుంఠపురానికి చెందిన ధనలక్ష్మి, తోటవారిపాలెం భావనారుషిపేటకు చెందిన సాయి అనే వికలాంగుడికి సంస్థ ప్రతినిధి కనపర్తి కిరణ్ చేతుల మీదగా ట్రైసైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, దయాకర్, రాజేష్, సాంబయ్య, ప్రకాష్, సుభాని,మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక వెలుగు కార్యాలయంలో యానిమేటర్లు, ఉల్లాస్ వాలంటీర్లు, నిరక్షరాశులకు కనీస విద్య, డిజిటల్ లిటరసీ, ఆర్థిక లావాదేవీలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అభ్యాసకుల హాజరు పట్టికలు, అక్షర వెలుగు సంక్షిప్త వాచకం మార్గదర్శిని, అక్షర వెలుగు సంక్షిప్త వాచకాలను ఎంపీపీ డివి.లలిత కుమారి,జడ్‌పిటిసి ఉదయభాస్కర్, ఎస్‌సి సెల్ కార్యదర్శి కనపర్తి సుందర్రావు, వెల్లటూరు నీటి సంఘం అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు హానోకు, రజిని, నరేంద్ర, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు, యానిమేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అపోలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవికిరణ్

ప్రజాశక్తి - చీరాల

అపోలో హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అపోలో హాస్పిటల్ చీరాల జనరల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కర్లపాలెంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం 170 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ సమాజానికి అత్యంత శ్రద్ధతో మరియు అతి తక్కువ ధరలతో, ముఖ్యంగా నిరుపేదలకు మరియు పేదలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో అపోలో హాస్పిటల్ పని చేస్తుందన్నారు. జనరల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించిన అపోలో హాస్పిటల్ చీరాల అధునాతన మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. 24/7 క్రిటికల్ కేర్ మరియు ట్రామా కేర్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. చీరాల మరియు చుట్టుపక్కల ప్రజలు ఇకపై అత్యవసర వైద్య సంరక్షణ కోసం గుంటూరు మరియు విజయవాడ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్య సేవలు చీరాలలోని అపోలో హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఆర్థోపెడిక్స్ వైద్యులు డాక్టర్ రంగనాథ్, జనరల్ వైద్యులు డాక్టర్ గోపి వర్మ, దంత వైద్యులు డాక్టర్ సజ్జ,గైనకాలజి డాక్టర్ కావ్యారెడ్డి, అపోలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు



పింఛను దారుడి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ రూ.15 వేల పింఛన్లు తీసు కుంటున్న లబ్ధి దారులను వైద్యులు మంగళ వారం పరిశీలించారు. వెల్ల టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సిహెచ్ .రామలక్ష్మి ఆధ్వర్యంలో జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసరావు, జయకష్ణ పింఛన్లను పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఇలాంటి పెన్షన్లు 48 ఉన్నట్లు తెలిపారు. అందులో భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 28 పెన్షన్లు, వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 20 పెన్షన్లు ఉన్నట్లు రామలక్ష్మి తెలిపారు. తొలుత భట్టిప్రోలు పిహెచ్‌సి పరిధిలోని ఐలవరం గ్రామంలో పెన్షన్లు పరిశీలించు నున్నట్లు తెలిపారు. వీటిలో భట్టిప్రోలు సచివాలయం- పరిధిలో 10, సచివాలయం-2 పరిధిలో అద్దేపల్లిలో ఒకటి, ఐలవరం సచివాలయం-1పరిధిలో నాలుగు, సచివాలయం-2 పరిధిలో నాలుగు, వేమవరంలో ఒకటి, సూరేపల్లిలో రెండు , కోనేటిపురంలో ఒకటి, పల్లె కోనలో ఐదు చొప్పున మొత్తం 28 పెన్షన్లు ఉన్నట్లు ఆమె వివరించారు. బుధ వారం వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెన్షన్లను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ జి. మంగరాజు, సూపర్ వైజర్ ప్రసన్న బాబు, డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మండల పరిధిలో రూ.15 వేల పింఛను పొందుతున్న వికలాంగులను గుంటూరు వైద్యాధి కారులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జయకృష్ణ ఇతర వైద్య సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు. రూ.15,000 వికలా ంగుల పెన్షన్‌కు అర్హులా కాదని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కూచిపూడి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున్, డాక్టర్ పావని, ఎంపిహెచ్‌ఒ సాంబశివరావు, ఎంపిహెచ్‌ఎస్ మురళి, ఎఎన్‌ఎంలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎంసి చైర్మన్ల

రిజర్వేషన్లు ఖరారు

- నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లుగా మహిళలు
- కూటమి నేతలకు మరికొన్ని పదవులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తమ నేతలకు పలు పదవులను కట్టబెడుతున్న క్రమంలో జిల్లాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం కోసం రిజర్వేషన్లను ఖరారు చెయ్యమని జిల్లా కలెక్టర్లకు బాధ్యతలు అప్పజెబుతూ రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలతో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈమేరకు బాపట్ల జిల్లాలో ఉన్న ఎనిమిది వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. జీవో ఎంఎస్ నెంబరు 77 ప్రకారం జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉంది. ఈ కారణంగా జిల్లాలో నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లుగా మహిళలు ఎంపికకానున్నారు. ఐదు కమిటీలు ఓసి జనరల్‌కు, రెండు బిసి లకు , ఒకటి ఎస్‌సికి ఖరారు చేశారు. ఇందులో భాగంగా బాపట్ల, సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఓసీ జనరల్ ఖరారు చేశారు. రేపల్లె, వేమూరు, మార్టూరు మార్కెట్ కమిటీలను ఓసీ మహిళకు ఖరారు చేశారు. కూచినపూడి, చీరాల కమిటీలను బిసి జనరల్‌కు ఖరారు అయ్యాయి. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్‌సి మహిళకు రిజర్వేషన్ ఖరారు చేశారు. ఈ మేరకు త్వరలోనే ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లను, డైరెక్టర్లను నియమించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు పంపనున్నారు.

విద్యుత్ భారాలను రద్దు చేయాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజలపై పెనుభారాలు మోపుతున్న అన్ని రకాల ఛార్జీలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య కోరారు. ఆంధ్ర ప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను మంగళవారం చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు జరుగనున్న ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లా నుంచి గంగయ్య పలు సూచనలు చేశారు. ప్రజలపై ట్రూఅప్ ఛార్జీలు భారంగా మారాయన్నారు. వీటిని తక్షణమే రద్దు చేయాలని కోరారు. విద్యుత్ వినియోగ దారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం వల్ల వినియోగదారులు, రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. విద్యుత్ రాయితీలు పొందుతున్న దళితులు, గిరిజనులకు అవి అందవని, అందువల్ల స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుందని వీటిని సమీక్ష చేయాలని, అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ తరపున విజయవాడ బందావస్ కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా జరిగిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా నుంచి పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, వినియోగదారులు పాల్గొని పలు సూచనలు చేశారని ఎస్ఈ జి.ఆంజనేయులు తెలిపారు. జిల్లాలోని ప్రతి విద్యుత్ సర్కిల్ డివిజన్ కార్యాలయాల్లో ఈ ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

కులగణనలో పారదర్శకత పాటించాలి

కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కులగణన ప్రక్రియలో ప్రభుత్వం పారదర్శకతను పాటించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఎల్‌బిజి భవనంలో కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎస్ సి వర్గీకరణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కులగణన ప్రాతిపదికన వర్గీకరణ చేపట్టేందుకు కమిటీ నియమించి నప్పటికీ కులగణన సర్వేలో తప్పులు దొర్లినట్లు గుర్తించామన్నారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కులగణన సర్వే కు సంబంధించి పలు సచివాలయాలలో ఎస్సీల జాబితాలపై సర్వే చేశామన్నారు. ప్రభుత్వం గనుక కులగణన సర్వే వివరాలు అధికారికంగా ప్రకటించి నట్లయితే ఎస్సీలకు అన్యాయం



మాట్లాడుతున్న రఘురాం

జరుగుతుం దన్నారు. అత్యధికమంది బీసీ బీగా, బీసీ ఇ (క్రిస్టియన్స్)గా నమోదు జరిగి రిజర్వేషన్ కే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సమయాన్ని పొడిగించి మరోసారి ఇంటింటి సర్వే నిర్వహించి నిర్దిష్టమైన సమాచారంతో వర్గీకరణ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు వేశపోగు మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

రీ వెరిఫికేషన్ టీమ్‌లో డాక్టర్ మార్పు

ప్రజాశక్తి-కొండపి

ప్రజాశక్తి కథనానికి స్పందన

కొండపిలో పింఛన్ల రీ వెరిఫికేషన్ టీమ్‌లో ప్రస్తుతం ఉన్న డాక్టర్ ఆంజనేయులు స్థానంలో మరో డాక్టర్‌ను నియమించినట్లు డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు తెలిపారు. మంగళవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన 'ఆ వైద్యుడితోనే పింఛన్ల పరిశీలన' కథనానికి డిసిహెచ్ఎస్ స్పందించారు. రీవెరిఫికేషన్ డాక్టర్ అవీలా ఆధ్వర్యంలో మరో ముగ్గురితో నిర్వహిస్తున్నారని, ఈ టీమ్‌లో డాక్టర్ ఆంజనేయులు ఒకరని తెలిపారు. డాక్టర్ ఆంజనేయులుపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా ఆయన స్థానంలో డాక్టర్ విజయచంద్రను నియమించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ ఆంజనేయులును కొండపి నుంచి ఒంగోలుకు మార్చినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకట మురళి

బాపట్ల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పరిశ్రమల స్థాపనతో ఉత్పాదకత పెరుగుతుందని తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పరిశ్రమలు, పంచాయతీరాజ్, డ్వామా, డిఆర్‌డిఎ, ఆర్డబ్ల్యూఎస్ లలో అమలవు తున్న పథకాలు, అభివద్ధి కార్యక్రమాల పురోగతిపై మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. బాపట్లను అభివద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ మార్గ నిర్దేశం చేశారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అధికారులకు సూచించారు. విత్తనాలతో డీజిల్ ఉత్పత్తి చేసే పరిశ్రమ కొరిశపాడులో రూ 245.66 కోట్లతో నిర్మిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. 500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కర్లపాలెం మండలంలో రూ 120 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటు కానున్నదని, 800 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. చీరాల ఇండస్ట్రియల్ క్లస్టర్ లో రూ.10 కోట్లతో వైద్య రంగానికి అనుబంధమైన యూనిట్ స్థాపనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని లేకుంటే తక్షణమే నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామన్న

తక్షణమే మెగా డిఎస్సీ ప్రకటించాలి

డివైఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గత ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఒంగోలులో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డిఎస్సీపై కాలయాపన తగదని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మోగా డిఎస్సీలో ప్రకాశం జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. వి. పిచ్చయ్య, కె. ఎఫ్. బాబు మాట్లాడుతూ జిల్లాకు ప్రకటించిన కనిగిరి నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్, దర్శి డ్రైవింగ్ స్కూల్, చీమకుర్తి శిల్పారామం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.కిరణ్, పి.నరేంద్ర జి.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేమూ ప్రభుత్వ ఉద్యోగులమే.!

దుర్భాషలాడితే సహించబోం.!

- కమిషనర్‌పై శానిటరీ ఉద్యోగుల తిరుగుబాటు..
- రాజీ కుదిర్చిన ఉద్యోగ సంఘాల నేతలు..

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో వార్డు సచివాయాల్లో పనిచేస్తే శానిటరీ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. కమిషనర్ డివిఎస్ నారాయణరావు వ్యవహారశైలి బాగోలేదని, తాము కూడా ప్రభుత్వ ఉద్యోగులం అనే ఆలోచన లేకుండా నలుగురిలో అవమానించేలా దుర్భాషలాడుతున్నారని శానిటరీ ఉద్యోగులంతా మూకుమ్మడి సెలవులు పెట్టారు. కమిషనర్ డివిఎస్ నారాయణరావుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ఎదుట మంగళవారం సచివాలయ శానిటరీ సిబ్బంది ధర్నా చేపట్టారు. కమిషనర్ నారాయణరావు వ్యవహారశైలి మార్చుకోవాలని, లేని పక్షంలో తామంతా నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గత శనివారం విధి నిర్వహణలో భాగంగా 3వ సచివాలయ శానిటరీ ఉద్యోగి శ్రీకృష్ణ సక్రమంగా పనులు చేయించడం లేదని కమిషనర్ నారాయణరావు మందలించినట్లు తెలిసింది. చులకనగా మాట్లాడారని తోటి ఉద్యోగులకు చెప్పుకున్నారు. అతనికి వార్డు సచివాలయ శానిటరీ విభాగం సిబ్బంది అండగా నిలిచారు. కొందరు సెలవులు



బైఠాయించిన వార్డు సచివాలయ ఉద్యోగులు

పెట్టారు. విధులకు హాజరు కావడం లేదు. నిరసనలకు దిగిన నేపథ్యంలో ఎన్‌జిఒ నాయకుడు బివిఎస్ శాస్త్రి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకుడు వి.శ్రీనివాస్‌లు రంగంలోకి దిగారు. వార్డు సచివాలయ శానిటరీ ఉద్యోగులతో పాటు కమిషనర్ నారాయణరావుతో చర్చలు జరిపారు. మొత్తానికి శాంతింపజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నారాయణరావు మాట్లాడారు. ఏ ఒక్కరినీ కించపర్చాలని మాట్లాడలేదన్నారు. విధులకు సంబంధించిన అంశాలపై మాత్రమే ఆదేశించడం జరిగిందన్నారు. పనులు సక్రమంగా చేయమంటే ఇలా ఆందోళన చేపడితే ఎలా అన్ని ప్రశ్నించారు. కొందరు విధులు సక్రమంగా నిర్వహించకపోయినా మందలించామే కానీ... ఒక్క రోజు వేతనం కూడా కోత పెట్టలేదన్నారు. తనతో పాటు వారు కూడా నిబంధనలకు లోబడి పనిచేయాల్సిందేనన్నారు. ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించక తప్పదన్నారు.

మానసిక వికాసానికి చదువులు దోహదం

ఎస్ఎఫ్ఐ ప్రజ్ఞా పరీక్ష విజేతల అభినందన సభలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

చదువులు విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడతాయని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం నాడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో గత డిశంబర్ 24న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన 10వ తరగతి ప్రజ్ఞావికాస పరీక్షల విజేతలకు అభినందన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు ఎంఇఒ కిషోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీతత్వం పెంపొందించేదుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, జిల్లా మాజీ కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఒంగోలు పట్టణ కార్యదర్శి వీరాస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం నిర్వహించారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఇఒ

● ఈ రైడింగ్ పేరేంటో.?



నిబంధనలకు విరుద్ధంగా బైక్‌పై ముగ్గురు ప్రయాణిస్తే పోలీసులు ట్రిపుల్ రైడింగ్ పేరుతో చలానా విధిస్తారు. ఒంగోలులోని హెచ్‌సిఎం కళాశాల వద్ద మంగళవారం నాడు ఓ బైక్‌పై ఐదుగురు ప్రయాణిస్తున్న దృశ్యం ప్రజాశక్తి కెమెరాకు చిక్కింది. దీనినేం రైడింగ్ అంటారో మరి..?

- ప్రజాశక్తి, ఒంగోలు ఫొటోగ్రాఫర్